"బిందుమాధవమ్"

నందివాడ వెంకట చలపతిరావుగారు

శంకరం సరస్వతీ గ్రంథనిలయమువారి టూరింగు యేజెంటుగా నుండెను. నలువదిసంవత్సరముల ప్రాయమైనను, నాతడు పెద్దలలో బెద్ద, చిన్నలలో చిన్నగా మెలగుట కలవడినవాడు. నూతనులైనా యొకపరి సంభాషించితే, నాతనివంక కాకర్షించి, యాతనితోడ సాంఘికమభిలషింపజేయు, చతురసంభాషణ మాతనిసొమ్ము. మాసహోదరునిచే వ్రాయబడి, సరస్వతీ గ్రంథనిలయమువారి కీయబడిన, యొకానొక నవలవిషయమై కనుగొంటకు బ్రప్రథమమున నాతని గలుసుకొంటిని. తత్సమయమాది పరిచయబాహుళ్యతయు గలిగింది. ప్రస్తుత మాత డేజెన్సీ గొన్ని కారణములచే విరమించి కాకినాడలో స్థిరవాస మేర్పరచుకొన్నాడు.

ప్రతిదినమును, నుబుసుపోకకై నేను వారింటి వెళుతూ జతురంగమును, చీట్లపేకయు, నాడుచుండుట క్రమముగా నలవాటైంది.

శంకరంగారును, నేనుమాత్రమే, ఆ దినమున జతురంగమున బ్రొద్దుపుచ్చుచుంటిమి. అన్యమనస్కుడై యాట నాతడు చాల పాడుగ నాడుచుంట గని నే నిలా అన్నా,

"మీ రేదో నన్యాలోచనధీనులై, ఆట చాల యోటమిగా—"

"నా మనస్సెలనో యీరోజున చాల నాందోళనగానుంది కళా" (నా పేరు కళానిధి)

"ఆట చాలించివేతామా ?"

"ఆటమాటటుంచు. మన చతురంగపెత్తులలోగల బుద్ధివిశేష మారయవలసిన పరీక్షాసమయం వచ్చింది."

"విశేషములా ?"

"పరహితచింత ఉంటే నన్నీ విశేషములే !"

"మనసహాయ మిప్పుడెవరికి కావాలె? పరహితచింతయుండుటయే జీవితపరమావధి. నాచేనైన దేమైన నున్నచో జెప్పండి. విధిగా చేస్తాను."

"సంగతి సందర్భము చూచి, అగునో కాదో తెలుసుకొనవచ్చునని నీతో మాట్లాడుట."

"అయితే సరి చెప్పండి."

"మనసంఘం చాలా నిర్వీర్యమై, రానురా నధఃపతితమగుచున్నది కళా ! శారదాబిల్లువచ్చి పీకనుత్తరించివేస్తుందేమో అని చేసిన అవకతవక పెళ్లిళ్లు తలచుకొంటే శిరోవేదన. అవేం పెళ్లిళ్లు ! అతి బాల్యవివాహాలటుండనీ. వివాహతత్త్వం తెలిసిన తలిదండ్రు లెందరున్నారంటావు? నూటికొక రుండిరని గణించుటకంటె, లేరని చెప్పటే మంచిది. వధూవరుల కన్యోన్యప్రేమయే సూత్రధారణ చేస్తుంది. అట్టి ప్రేమానుబంధమే లేని సూత్రధారణచే నా మరణాంతము వా రిద్దరు అయిష్టతాభూయిష్టమగు జీవితము నీగుకొనవలసిందే కదా? అలాటి సందర్భాల్లో హోమ, మంత్ర, నియామకంగా గట్టిన మంగళసూత్రము—సూత్ర మెన్నడూ కాదు. గళమున కురిత్రాడు మాత్రమే !! వారన్యోన్య ప్రేమపాశబద్ధులో, కారో అను యోచన లా తలిదండ్రుల కక్కరలేదు కళా! చూడూ ! ఎంతో భూవసతియున్నది, ఒక్కడే కొడుకు. యిలాటివే పాటిస్తారేగాని, ముసలిబడుగు—"

"ముసలిబడుగైతే మరీమంచిదికదండీ ! అల్లుడు గుటుక్కుమంటే అమ్మాయి కాస్తి వస్తుందిగా? ఇంగితమెరుగని చవటలంతా పెళ్లిపెద్దలైతే, రానున్న

అనర్థాలు మూడుననుటకేమి సందేహంలేదు. పెళ్ళి పెద్దలమని బయలుదేరి, వధూవరుల పాలియముళ్ళగు చున్నారు."

"మెల్లిగా అంటావేం ఆమాట? విగతభర్తృక ముగకూతుచే నింటనూడిగంచేయించుకొంటూ, బానిస కన్న నెంతో నైచ్యముగ బరిగణించుతూ, అదిఅంతా నాపె పురాకృతమని ఘోషించు వారలజూచిన నా కొడబు మండుతుంది. పురాకృత మెట్లాంటిది చెప్పు కళా? కాటికి కాళ్లుజాచుకొనివుండే యే యరువ దేండ్ల ముదుసలికోబట్టి అంటగట్టి ఆతడు గతించిన అమ్మాయిపురాకృతమటోయి? వీళ్లయొక్క ప్రాపంచిక జ్ఞానశూన్య ఫలంకాని! ఎందరు యువతీయువకులు — అన్యోన్యప్రేమానుబంధంలేకుండా, మనోవ్యాధితో మరణిస్తారో — యవ్వనరక్తప్రవాహోజ్వలతగల నీవు కొంచెం ఆలోచించిచూడు !! తలచుకొంటే గుండె ద్రవ్యులై పోదా? హృదయలేకుండా పురాకృతమని ఘోషిస్తారు. మానవయత్నము అపసవ్యమార్గగామి అయితే పురాకృతమేమిటి? దిబ్బ!"

"నిజమేనండి శంకరంగారూ! మనంచేసినకార్యం మంచిదే అని, ఆత్మప్రబోధమున చేసినపుడు, అది వక్రిస్తే పురాకృతమనిన కొంతనయమే. ఎందరు సంఘభీతిచే ఆత్మహత్య (స్వేచ్ఛానిర్మూలనము) నొనర్చుకొంటున్నారో? చూచిచూచి, కుత్తుక కత్తి రిస్తూ పురాకృతమనిన నది మిగుల శోచనీయం."

"ఇప్పుడీ ద్రావిడ ప్రాణాయామం యెందు కంటే—" అని అర్థోక్తిలో అతడసందర్భముగా "బిందూ!" అని పిలచేడు. నేను తెల్లబోయి అతని కేసి చూచాను.

బిందూ వచ్చింది. పదిరెండేండ్ల వయస్సు. చామన చాయ. కళ్లల్లో ఓవిధమైన నవీనమగు కళ ఉట్టి పడుతూవుంటుంది. ఆమెను జూచుటలో ముందుగా చూచేవాళ్లను ఆ సోగకండ్లే ఆకర్షిస్తాయంటే అతిశయోక్తికాదు. కమ్మని కంఠస్వరం. త్రాచుపాములాంటి జడ. కపోలములపై ఎప్పుడు చిరునగవు తాండవమాడు చుండును. మొత్తంపై నందమైన అమ్మాయే.

"ఎందుకండీ?"

"చూడమ్మా! బిందూ! నా కీరోజున చాలా నజ్జుగానుంది. కాస్త నా సోలెడు బియ్యంకూడా అత్తిసరేసిపెడుదూ!"

"అల్లానే"

"కాసిని మజ్జిగనీళ్లు దొరుకుతాయమ్మా?"

"ఆఁ! కూరకూడా తెచ్చిస్తాలెండి" అంటూ వెళ్లిపోయింది.

ఆనడకలో కూడా ఓవిధమైన మురిపెము.

* * *

"చూసేవుకదా కళా! యేమంటావు?"

"అమ్మాయి బాగానేవుంది. కథానాయకా? సంగతేమిటి?"

"పదిహేనువందల రూపాయీలకు విక్రయింప బడుతూవుంది."

"ఆఁ! యెవరికి? యేమిటి?" అని తొందరగా ప్రశ్నించేను.

"ఎవరో ఒక అనామధేయుడు!"

"ఎవరో ఒక అనామధేయుడా? చూస్తూ రత్నం లాంటి పిల్లను అఘాతంలో దింపేస్తున్నారా?"

"అఘాతంలో బడద్రోయు టేమిటోయి వెర్రి, మొండికత్తితో పీక నుత్తరించుట కాలోచిస్తుంటే? ఆ యమ యాతన—"

"యమ యాతనా?"

"అంతకన్న ఎక్కువే. అది తలచుకొంటే హృద యంకరగి నీరైపోదా? ఆ మరణాంత దుఃఖభూయిష్ఠ మగు జీవితయాత్ర ఎలా [illegible]?"

"కడుపారగనిన తల్లియే యిలా—"

"కన్నతల్లికాదు. లేదు."

"ఆవిడనమ్మా అంటూ, ఆవిడకొడుకు, నరిసింహాన్ని అన్నయ్యా అంటుందే."

"ఏదో దూరపుబాంధవ్యం. అనాథ."

"అందుచేతనే యిట్టి కార్యానికి వెనుదీయలేదు."

"నీవింకా సత్యకాలపు మాట్లాడుతావు. కళా! ఆవిడ తల్లియైనా, ఆబాలికను విక్రయించేతీరును, వాళ్ల అవస్థలాఉంది. వాళ్ల దారిద్ర్యాంధకారం భేదించేమార్గం యిదే. నరిసింహానికి యిరవైరూపాయిలు జీతంగల మాష్టరీఉద్యోగం. ఇతరోపాధిలేదు. కాకినాడలో కాపురం. ఎల్లా కాలంగడుస్తుంది?"

"అందుకని ఆపిల్లను చంపివేస్తారా?" అని నా రక్తనాళము లావేశముతో బ్రద్దలైపోతుంటే అడిగేను.

"హృదయం వుండే నీ వల్లా అంటున్నావే కాని, హృదయశూన్యయగు ఆ వృద్ధజంబు కాని కేమి విచారం!"

"ఏమైననూ దీనికవాంతరం కల్పించాలి. మానవ యత్న మెంతవరకుబోవునో అంతకు బ్రయత్నించి, మంచివాని కాబాలిక నంటగట్ట—"

"అదుగో! వరుడుగా వాళ్లనుకుంటూన్న ఆ వరుడు (ముదుసలి) వచ్చునట్లుంది? అవును. ఏదో మాట్లాడుతున్నాడు. విను! విను! బేరం కుదరనట్లుంది?"

"బేరం? బేరం? వీళ్ల శ్రాద్ధం!"

"ఉస్, యేమిటావుద్రేకం కళా! వినవోయి మొదట."

*　　　*　　　*

"అమ్మాయిని విడిచివుండడం అంటే ఎల్లానో ఉంది. తగు మనుష్యులు తమంతట తామేవచ్చి అడిగినప్పుడు బెట్టుచేయకూడదని యివ్వాలని. కాని— కాని—"

"అయ్యో! కాదామరి? ఎంతమాట! మీరింత దూరంచెప్పాలీ? నేనుమాత్రం యెరుగనా? మీకు మల్లే నేనూ ప్రేమిస్తాలెండి." యిరవైవేల రూపాయిలఆస్తి ఆమె అదుపాజ్ఞల్లో వుంటుంది."

"మరా మూడువందలమాట?"

"ఏ మూడువందలు?"

"పదిహేనువందలకు కొరదా?"

"అదా! మీయిష్టం. అలాగున అంగీకారమేనా?"

"మా అబ్బాయితో ఆలోచించిచెప్తా. రెండు రోజులుపోయాకవస్తే. ఏదో ఒకటి నిశ్చయం చేసుకొందాం."

"అలాగే. కొంచెం మంచినీళ్లిస్తారా?

"బిందూ!"

బిందూ పలుకలేదు.

బిందూ మంచినీళ్లిచ్చెనో లేదో తెలియదు. ఆ వరుడు మళ్లీ దర్శనంచేస్తానంటూ వెళ్లేడు. యింతలో— "ఏమే పెళ్లంటే యేడుస్తావేం? నిక్షేపంలాంటి సమంధం, ఇరవైవేలు! ఒకటా? రెండా? అంతఆస్తి నీదే— ఇంకాయేమో అంటూంది గాని, నామనస్సు పరిపరి విధాల భ్రమిస్తూవుండుటచే నాచెవులోబడలేదు. శంకరంగారు దీర్ఘాలోచనాసూచకమగు నిట్టూర్పువదలారు.

ఇంతలో — "శంకరంగారూ!" అంటూ మా వద్దకు నరసింహం వచ్చేడు.

"నరసింహం! విశేషం యేమిటి? అత నెవరు? పన్నెండువందలు — కొరదా మూడువందలూ — యేముటోయికథ?"

"అత నెవరో నాకూ తెలియదు. అత నేమో పన్నెండువందలరూపాయిలకు మాబిందూ నడిగేట్ట! మాఅమ్మ 15 వంద లిమ్మన్నదట. నాల్గయిదురోజుల్లో మళ్లీవస్తాట్ట. మాబిందూ చెల్లావిక్రయం యిదేవిశేషం."

"ఆ మరణాంత సుఖదుఃఖ మిశ్రితమగు జీవిత యాత్ర నేర్పచు విషయమిదిగాని, కూరగాయలటోయి! బేరానికి ?"

"నేనదే మాఅమ్మతో వాదించేను. అమ్మకం మా టటుంచండి. అనుకూలమగు వరుడా కాడు. నలుబది యేండ్లవయస్సు. మాచెల్లా యేం సుఖపడుతుందని యీ పెళ్లి ?"

"ఆ అమ్మాయి సౌఖ్యం మీరభిలషిస్తే, అసలీ పెళ్లికే ఒప్పుకోరు. ధనం ముఖ్యం. యేమంటావు నరసింహం ?"

"దాన్ని మాసోదరికంటె యెక్కువగా చూస్తున్న నాకు దాన్నివదలడంఅంటే ఎంతో కష్టంగానుంది."

"అదేంమాటగాని, నరసింహం, యీప్రేమ నాకు తెలుసును. నీకు నిజంగా ప్రేమంటూవుంటే యీ సంబంధం తప్పించి, మరోటి చెయ్యాలి."

"దొరికితే తప్పకచేస్తా."

"ఏమిటి గనుక దొరుకుటకు ? మనం ప్రయత్నించాలి."

"దైవసాక్షిగా"—అంటూ నరసింహం కళ్లల్లో నీళ్లెట్టుకున్నాడు.

"నీది చాలా జాలిగుండె నరిసింహం! కళ్లంట నీళ్లుకార్చకమ్మా! నిన్ను కార్యమునకై ప్రోత్సహించుట కన్నానుగాని, నీకు మీచెల్లాయిపై ప్రేమలేదని కా"దని సానునయంగా శంకరకగారన్నారు. ఇంతలో —

"నరిసిం అన్నయ్యా! భోజనానికిరావూ! కాళ్లు యికూ సేసిం"దని బిందూపిలిచింది. నరిసింహం వెళ్లేక, మేంకొంతసేపు మాట్లాడకున్నాం. తదుపరి యింటికి వచ్చాను.

* * *

నేనొక సమంధంగురించి నరిసింహంతో చెప్పేను. అంగీకరించినాడు. మాగురువుగారి తమ్ముడు మాధవం. యిరువదియేండ్ల వయస్సు. F. A. పరీక్షుడై—ఆ వెంటనే దైవికంగా విజయనగరం కలెక్టరు కచేరీలో నొకఉద్యోగము లభిస్తే అందు ప్రవేశించాడు. ముప్పదిఅయిదు రూపాయీలు జీతం. ఉద్యోగం స్థిరీకృతం (confirm) అయింది. చామనచాయగా నుంటాడు. మేము ముప్వురము అన్యోన్యమాలోచించి తుద కదియే స్థిరీకరించాము.

* * *

"బిందూ! నీకాపెళ్ళి యిష్టంలేదుగా ?" అని శంకరంగా రన్నారు.

"ముసలిబడుగు నెవ్వారు కోరుకొంటారు?"

"యిష్టంలేదని వేరేచెప్పాలీ అంటావుకదూ ? బిందూ !" అన్నాను నేను.

"నిజమేనా? బిందూ!"

"యింకా యెందుకండీ తరచి తరచి అడగటం?"

"ఆమె దీనవదనంచూస్తే నాకు చాలా జాలేస్తోం"దన్నాను.

"హృదయశూన్యయగు మాచిన్నకక్కికిజాలేమిటి? సాధుమృగమగు గోవును, బరపరఖండఖండములు చేసే కసాయివానికి గృపాలేశమైన నుంటుందనడం, ఎండ మావుల్లో నీరుందన్నట్టే" అంది బిందూసరస్వతి.

"బిందూ! బాగా చదువుకున్నట్లున్నావు?"

"ఏదో ఆంధ్రభాషాప్రపంచమున కాస్త జ్ఞానం అలవరుచుకున్నదంతే" నని శంకరంగా రన్నారు.

"జాతీయోద్ధరణ మన్నిట ముఖ్యంగా గమనించవలసిందే"

"యీగొడ వెందుకోయి కళా! యీ ఫొటో చూడమ్మా," అని మాగ్రూప్ ఫొటో బిందూసరస్వతి కిచ్చాడాయన.

బిందూసరస్వతిచూచి, సాభిప్రాయంగా తల యూచి బాబూ! యీ ఘాతుక మృగమధ్యంనుండి బయటపడితే చాలు! లేబ్రాయుడే! నిరుపేద ఐనా నేను భిక్షుకినై యాతనితో బ్రొద్దుపుచ్చుతాను. నాకదే అనిర్వచనీయమగు ఆనందము! ఫలితశూన్యమగు నీయూడిగముకన్న నదియే వేయిరెట్లు మేలు!!"

"అబ్బో! బిందూచల్లాయి చాలా ఉదారాశయాల్తో కూడుకున్నదే" అన్నా నేను.

"ఏం చెయ్యమన్నావు అన్నయ్యా! కళా! నువ్వే ఆలోచించు, భిక్షుకత్వమంత నీరసఅంటావా? హైందవభూమిలో ఎన్నికోట్లమానవులు తినగూడును గట్టబట్టాలేక గుందుచుండిరో యించుకైన విచారింతురా? ఎవరో నీవంటి పరహితచింతకులు అట్టి భైక్షుకాళిదలచి రెండు వేడికన్నీటిబిందువులు కార్చెదరు" అని ప్రత్యక్షరంలోనూ, కృతజ్ఞతారసం ఉట్టిపడుతుండగా బిందూసరస్వతి అన్నది. ఆమె అమాయికత్వానికి నాకు చాలా జాలేసింది. అప్పుడే నాకళ్లలోకి నీళ్ళొచ్చాయి.

"బిందూ సరస్వతివివాహం నిశ్చయమైంది. నరసింహం తల్లికి నూటపదార్లిచ్చుటకు మాధవం అంగీకరించేడు. ఆవిడ ఎల్లా ఒప్పుకొన్నదో అన్న ఆశ్చర్యం అక్కరలేదు. శంకరంగారు ప్రోత్సహించుటచే, తన కొడుకు నిర్భంధించుటచే ఒప్పుకొనక తీరిందికాదు. యింతకును దైవానుకూల్యత. నరసింహం నాకు ధన్యవాదము లర్పించకుండా నుండలేకపోయాడు. నన్ను గాఢంగా కౌగలించుకొని, కళ్లల్లోనీళ్లు గిరుక్కున తిరుగుతుంటే, "అన్నా కళా!" అని మరి మాట్లాళ్లేక పోయేడు.

* * *

బిందూసరస్వతి అత్తారింటనే పెళ్లి, నేను, మా నరసింహం, శంకరంగారుమాత్రమే ఆడపెళ్లివారం. తలుపుదగ్గిర పేర్లుచెప్పే సందడిలో నున్నారంతా. "వినపళ్లే గట్టిగాచెప్పు" "ఆఖరికి వినబడనీయవేం" అని బిందూ సరస్వతిని ఆట్లాడిస్తున్నారు. మగపెళ్లివారి తరపు సువాసినులు.

"నూటపదార్లు. మాధవం—"అని నునుసిగ్గు దొంతరలచే పలుకజాలక నూరకొంది బిందూసర్వతి కళ్లల్లోనీళ్లు తిరుగుతుంటే నాకేసి జాలిగాచూస్తూ.

"మాధవి, తనూ వచ్చేం, తలుపుతియ్యండనే కదండీ! మాచల్లా యెన్నిసార్లుచెప్పినా?" అని నేను శంకరంగారితో నన్నారు గంభీరగా.

మాధవం నామాట్లకు దొంగతనంగా నవ్వేడు. ఆసువాసినులు అమ్మలక్కలంతా నవ్వుకుంటున్న సందడిలో— తలుపుదగ్గిర పేర్లుచెప్పకనే, బిందుమాధవులు లోనికివెళ్లిపోయారు.